17 NOV 2020

# ENADU

## లైంగిక దాడులు అరికట్టాలని మోటార్ సైకిల్ ర్యాలీ

యానాం: బాలలపై లైంగిక దాడులు అరికట్టాలని యానాం చైల్డ్‌లైన్, ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిక్రియా నగర్‌లోని చైల్డ్‌లైన్ కార్యాలయం నుంచి కురసాంపేట, అయ్యన్న నగర్, పరంపేట, దొమ్మేటిపేట, సీతారామనగర్, దరియాలతిప్ప, గిరియాంపేట, సావిత్రినగర్ వరకు ర్యాలీ చేశారు. లైంగిక దాడులు, బాల్య వివాహాలు, వేధింపులు అరికట్టాలని నినాదాలు చేస్తూ కరపత్రాలను పంచారు.

## ఓటుహక్కు నమోదు ప్రక్రియ ప్రారంభం

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది వేసవిలో జరగనున్న నేపథ్యంలో 2021, జనవరి1కి 18 ఏళ్లు నిండిన యువత ఓటుహక్కు నమోదు చేసుకునేందుకు నమోదు కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి గుజ్జు గౌరీసరోజ వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా ముసాయిదాలను అందజేశారు. 33 పోలింగ్ బూత్‌ల్లో 36,782 మంది ఓటర్ల జాబితాలను ప్రదర్శిస్తామన్నారు. డిసెంబరు 15లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## జీతాలు చెల్లించాలని నిరసన

యానాం: యానాం మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఉద్యోగులు, విరమణ పొందిన క్లాస్-4 ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయి జీతాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షులు వెలగా రాజేశ్వరరావు, యానాం హ్యూమన్స్ ఫర్ సర్వీస్ ప్రతినిధి గుత్తుల రామారావు ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు.

యానాం: వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని యానాంలో సోమవారం నిర్వహించారు. ఫెర్రీ రోడ్డులో లక్ష్మీబాయి విగ్రహానికి ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి జి. గౌరీసరోజ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

... యానాంలోని వివిధ రేవుల్లో భక్తులు పుణ్యస్నానాలు చేశారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుచేశారు.

# ANDHRA JYOTHI

17 NOV 2020

## డ్రాఫ్ట్ రోల్ ప్రదర్శన

యానాం, నవంబరు 16: ఓటర్ల డ్రాఫ్ట్ రోల్‌ను సోమవారం ప్రదర్శించామని యానాం ఇన్‌చార్జి పరిపాలనాధికారి జి.గౌరిసరోజా తెలిపారు. సోమవారం పరిపాలనాధికారి కార్యాలయంలో వివిధ రాజకీయపార్టీల నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబరు 15వరకు డ్రాఫ్ట్ రోల్‌లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చన్నారు. 2021 జనవరి ఒకటో తేదీ నాటికి 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. తుది ఓటర్ల జాబితా జనవరి21న ప్రదర్శిస్తామని చెప్పారు. వివరాలు పుదుచ్చేరి ఎన్నికలశాఖ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు మల్లాడి శామ్యూల్, టి.ఎస్.రాజేశ్వరరావు, తాజుద్దీన్‌బాషా, కనకాల రాందాసు, యానాం ఎన్నికల శాఖ ప్రతినిధులు వంశీ పాల్గొన్నారు.

## యానాంలో కార్తీక సందడి

యానాం: యానాంలోని కార్తీక మాసం సందడి ప్రారంభమైంది. భక్తులు పుష్కరఘాట్‌లో దీపాలు వెలిగించి పూజలు నిర్వహించి గోదావరిలో వదిలారు. బ్రాహ్మణులకు దీప దానం చేసి కార్తీకమాసం పూజలను ప్రారంభించారు. అనంతరం సమీపంలోని అభయ ఆంజనేయస్వామి, రావి చెట్టు వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఫెర్రి రోడ్డు కార్తీకమాస శోభ తో కళకళలాడింది. స్థానిక శివాలయంలోని రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

# SAKSHI

17 NOV 2020

## బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

యానాం: బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆ విధంగా రాజ్యాంగంలో పేర్కొన్న చైల్డ్‌రైట్స్‌పై అవగాహన కల్పించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఇన్‌చార్జి ఆర్‌ఏవో గుజ్జు గౌరీ సరోజ పేర్కొన్నారు. సోమవారం చైల్డ్ లైన్ దోస్తీ వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ఆర్‌ఏవో కార్యాలయంలో పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలలు దేశానికి గొప్ప ఆస్తి అని వారికి మంచి భవిష్యత్ కల్పించాల్సిన బాధ్యత అందరిదన్నారు

**లైంగిక దాడులను అరికట్టాలంటూ ర్యాలీ**

బాలలపై లైంగిక దాడులను అరికట్టాలంటూ జిక్రియా నగర్‌లో చైల్డ్‌లైన్ ఆఫీసు వద్ద నిర్వహించిన ర్యాలీని కోఆర్డినేటర్ రాము పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బాలలపై లైంగిక వేధింపులు, మాదకద్రవ్యాలు, బాల్యవివాహాల చట్టం, బిక్షాటన నిర్మూలన తదితర వాటిపై చైల్డ్‌లైన్ దోస్తీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ సిబ్బంది కె.శ్రీదేవి, నూకరత్నం, ఎన్.విజయలక్ష్మి, మోహన్, షరీఫ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ తీరుపై అఖిలపక్షం నిరసన

యానాం: మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న క్లాస్-4 ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు మార్చి నెల నుంచి జీతాలు గాని, పింఛన్లు గాని చెల్లించకుండా పలు సమస్యలను పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న మున్సిపల్ యంత్రాంగం తీరుకు నిరసనగా సోమవారం పలు సంస్థల ఆధ్వర్యాన నిరసన తెలిపారు. పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వెలగా రాజేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వసూలు చేస్తున్న ఇంటి పన్నులు తక్షణమే తగ్గించాలని జీఓలో పొందుపరిచిన పన్ను మాత్రమే వసూలు చేయాలని, యూజర్‌చార్జీలు 2019 సంవత్సరం నుంచి వసూలు చేయాల్సి వుండగా నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బీఎస్పీ అధ్యక్షుడు ధూళిపూడి మధు, పెసల వెంకటేష్, కాదా పవన్, హరిప్రసాద్, సబ్బతి లోకేశ్వరరావు, చెక్కల అరుణ్, అరిశెట్టి రాజేష్, దుర్గబాబు పాల్గొన్నారు.



యానాంలో శివునికి పూజలు చేస్తున్న భక్తులు

17 NOV 2020



# ఓటర్లు డ్రాఫ్ట్ రోల్ విడుదల

యానాం (ఇండస్ విజన్ న్యూస్): యానాం నియోజకవరానికి సంబంధించి ఓటర్ల డ్రాఫ్ట్ రోల్‌ను ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి జి.గౌరీ సరోజ సోమవారం విడుదల చేశారు. పరిపాలనాధికారి ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విడుదల చేసిన డ్రాఫ్ట్ రోల్ కాపీలను రాజకీయ పార్టీల నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి సరోజ మాట్లాడుతూ యానాం నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో డ్రాఫ్ట్ రోల్ ఓటర్లకు అందుబాటులో ఉంటుందన్నారు. దీనిలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా వచ్చేనెల 15వ తేదీలోగా తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి టీఎస్ రాజేశ్వరరావు, ఎన్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మల్లాడి శామ్యూల్, భారతీయ జనతాపార్టీ ప్రతినిధి కనకాల రామదాస్, డీఎంకే ప్రతినిధి తాజుద్దీన్ భాష, ఎన్నికల శాఖ అధికారి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో కార్తీక శోభ

## - భక్తి శ్రద్ధలతో కార్తీక మాస పూజలు ప్రారంభం



యానాం (ఇండస్ విజన్ న్యూస్): పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసం పూజలు యానాం నియోజకవర్గంలో సోమవారం తెల్లవారుజాము నుండి భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. స్థానిక శివం బాత్ పుష్కర ఘాట్ వద్ద భక్తులు గోదావరిలో స్థానాలు ఆచరించి కార్తీక మాస పూజలను ప్రారంభించారు. అనంతరం గోదావరిలో దీపాలు వదిలి పరమశివుడిని భక్తి శ్రద్ధలతో పూజించారు. యానాం సీఐ గూటం శివ గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించి, భక్తులు తగిన జాగ్రత్తలు పాటించే విధంగా అప్రమత్తం చేశారు. అలాగే స్థానిక ఆత్రేయ గోదావరి చెంతన కొలువుతీరిన శ్రీ రాజరాజేశ్వరి సహిత రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ఆలయ అర్చకులు మానేపల్లి శివయ్య ఆధ్వర్యంలో విశేష పూజలను నిర్వహించారు. థర్మల్ స్క్రీనింగ్, భౌతిక దూరం పాటిస్తూ భక్తులను దర్శనానికి అనుమతిచ్చారు. ఆవు పాలు, నెయ్యి, గంధం, పళ్ళు రసం, తదితర అభిషేక ద్రవాలతో స్వామివారికి అభిషేకాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# ఝాన్సీ లక్ష్మీబాయికి ఘన నివాళి



యానాం (ఇండస్ విజన్ న్యూస్): బ్రిటిష్ వారిని గడగడ లాడించిన వీర నారీమణి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను సోమవారం యానాంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫెర్రీ రోడ్ లో గల లక్ష్మీ బాయి విగ్రహానికి ఇంచార్జ్ పరిపాలనాధికారి గుజ్జు గౌరీ సరోజ పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీబాయి చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. సమాచార ప్రసార శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయకులు కనకాల రామదాసు, పి ఆర్ ఏ కాళ్ల సత్యనారాయణ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# అల్పాహార పథకం ప్రారంభం

యానాం (ఇండస్ విజన్ న్యూస్): కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం కరుణానిధి అల్పాహార పథకాన్ని పుదుచ్చేరి సీఎం నారాయణ సామి ప్రారంభించారు. పుదుచ్చేరి జీవానందం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సామాజికంగా , ఆర్థికంగా వెనుక బడిన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్య తనిస్తుందని , పుదుచ్చేరి వ్యాప్తంగా అన్ని రీజియన్ లలోని ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకం ద్వారా 81 వేల మంది విద్యారులు లబ్ధి పొందనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత దుస్తులకు నగదు బదిలీ

యానాం (ఇండస్ విజన్ న్యూస్): పుదుచ్చేరి ప్రభుత్వం ప్రతి ఏటా దీపావళి పండుగ సందర్భంగా ఎస్సీ, ఎస్టీలకు అందించే ఉచిత దస్తులకు బదులుగా రూ.500 చొప్పున నగదు లబ్ధిదారుల ఖాతాలకు విడుదల చేయాలని లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడ్ నిర్ణయించారు. ఆదిద్రావిడశాఖ ప్రతిపాదన మేరకు 1,32,688 మంది లబ్ధిదారులకు రూ6.63 కోట్లు నగదు, పుదుచ్చేరి రోడ్డురవాణా సంస్థ ఉద్యోగుల వేతనాలు నిమిత్తం రూ.3.97 కోట్లు మొత్తం విడుదలకు ఆదేశాలు జారీ చేశారు.